విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

రిలేదీక్షలో టీడీపీ నేతలకు సంఘీభావం తెలిపిన సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగారాష్ట్ర తెలుగుదేశం పార్టీపిలుపుమేరకు నెల్లూరులోని గాంధీబొమ్మ సెంటర్లో రిలే నిరాహార దీక్ష జరిగింది. ఈదీక్షలోపెద్ద సంఖ్యలో టీడీపీనాయకులు, కార్యకర్తలు, మహిళానాయకు భారత కమ్యూనిస్టు పార్టీనెల్లూరు జిల్లా సమితి తరఫున వారు చేస్తున్న పోరాటానికి సంఘీభావం జిల్లా కార్యదర్శి దామా అంకయ్య నాయకత్వంలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి తప్పుడు కేసులు సృష్టించి.అన్యాయంగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీఅధినేత చంద్ర బాబు నాయుడుని అరెస్ట్, చేసిరిమాండ్కుతరలించారని ఆరోపించారు. అసలు 409 సెక్షన్ చంద్ర బాబు నాయుడుకు వర్తించదని ఇది కేవలం సంబంధిత అధికారులకు మాత్రమే వర్తిస్తుందని అంక య్య అన్నారు. ఈ విషయంపై భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణం పోరాటాన్ని కూడా రూపొం దించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంకయ్యతో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్, మధుషాన్వాస్, నందయ్య.తదితరులు పాల్గొని ప్రభుత్వం అను సరిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక విధానాలను అక్రమ కేసులపై తెలుగుదేశం పార్టీ చేస్తున్న పోరాటానికి తమ పార్టీ పూర్తి సంఘీభావాన్ని తెలియజేస్తుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రిలే నిరాహారదీక్ష

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మాజీ ముఖ్య మంత్రిచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈసందర్భంగా కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ చంద్ర బాబునాయుడు కిరోజురోజుకు ప్రజాదరణ పెరుతు తుంది. అది చూసి ఓర్వలేకనే ప్రభుత్వం ఒక అభద్రతా భావం తోనే ఈ అక్రమ కేసు పెట్టా రన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, జెన్ని రమణయ్య, జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు మన్నెం పెంచల నాయుడు, జలదంకి సుధాకర్, రాష్ట్ర ఎస్సి.సెల్ ఉపాధ్యక్షులు శైలేంద్రబాబు ,నెల్లూరు రూరల్ టిడిపి మండల పార్టీ కన్వీనర్ పముజుల ప్రదీప్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పనబాక భూల క్ష్మి,టి.సుధారవీంద్ర, కార్పొరేటర్లు భీమినేని మురహరి, చేజర్ల మహేష్, బద్దెపూడి నరసింహ గిరి, క్లస్టర్ ఇంచార్జ్మన్నేపల్లి రఘు, సాయిబాబా, అల్లాభక్షు, సాబీరాన్, సారంగం గున్నయ్య, కనుపర్తి గంగాధర్, నెల్లూరు మురళి, టీడీపీ నాయకులు చెక్క సాయి సునీల్, పురుషో త్తం యాదవ్, ఆరవ శ్రీనివాసులు, నూక రాజు మదన్ కుమార్ రెడ్డి, షం షద్దీన్, శివాచారి, వల్లమూడి రమేష్, రూరల్ మహిళా అధ్యక్షురాలు వనజా రెడ్డి, తోట శోభా రాణి, చేజర్ల కవిత,పట్నంఅరుణమ్మ,మాధవి, తనూజ, పద్మ,శాంతి, పద్మజ, నెల్లూరుబుజ్జమ్మ, కరీమా, దేవి,లక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలిగిరిలో: మండల కేంద్రమైన కలిగిరిలో బొల్లినేని క్యాంపు కార్యాలయం దగ్గర మెయిన్ రోడ్డు నందు రాష్ట్రతెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు ఉదయగిరి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాను సారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుఅక్రమ అరెస్టుకునిరసనగారిలేనిరాహార దీక్ష జరిగింది. ఈదీక్షలో మండల టీడీపీ కన్వీనర్ బిజ్జం క్రిష్టా రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి. చెంచులబాబు యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి జీ.రాఘవేంద్ర మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అందరూ నల్ల కండువాలు దరించి నిరసనలో పాల్గున్నారు. మండలం జనసేన పార్టీ నాయకులు బండారు లక్ష్మి నారాయణ, కార్యకర్తలు స్వచ్ఛందంగా సంగిభావం తెలిపారు.

మనుబోలులో: అరెస్టు చంద్రబాబుపై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నామని సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. బుధవారం మనుబోలులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు గారి అక్రమ కేసు రిపోర్టులో ఎక్కడ బాబుకు డబ్బులు చేరినట్టు లేదని గుర్తుచేశారు .కేవలం ఇదొక బూటకపు కేశాని విమర్శించారు. ఈ రిలే నిరాహార దీక్షలో మండల అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, వద్దునేని మస్తాన్ నాయుడు ,బొమ్మి సురేంద్ర, శ్రీనివాస్ నాయుడు, తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు రాధాకృష్ణ నాయుడు,మధు నాయుడు, మన్నెమాల ఆదినారాయణరెడ్డి, ఉదత హరి, కలికి రమేష్ రెడ్డి,సుధీర్ రెడ్డి, చేరెడ్డి కోదండరామిరెడ్డి,పచ్చిపాల చంద్రశేఖర్ రెడ్డి, సాని వెంకట రమణయ్య, చల్లగిరి ప్రసాద్,బోరుడి శ్రీనివాసన్ రెడ్డి,సునీల్, చింతల వెంకటేశ్వర్లు, పుట్ట మస్తాన్, పునోద్,మరియు 200 మంది టీడీపీ కార్యకర్తలు పాల్గొనడం గమనార్హం.

తల్లి బిడ్డసంక్షేమమే ఐసిడిఎస్ లక్ష్యం



విశాలాంధ్ర -చిట్రగుంట: అంగన్వాడికేంద్రాల పరిధి లోనితల్లిబిడ్డలసంక్షేమమేలక్ష్యంగాఆయా గ్రామాల లోనిఅంగన్వాడీలద్వారా ప్రభుత్వంఅత్యంతపోషక విలువలు కలిగినఆహార పదార్థాలను అందజే స్తుం దని లబ్ధిదారులుఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని విశ్వనాథరావుపేటమేజర్ పంచా యతీ సర్పంచ్ గందూరు మంజులబుధవారం కొత్తూరులో అన్నారు.కార్యక్రమంలోమహిళాసంరక్షణ కార్యద ర్శిస్వాతి వైకాపా నాయ కుడు గందూరు శ్రీని వాసులుపంచాయితీ పరిధిలోనిఅంగన్వాడీ కార్యకర్తలు ఆశాలు,లబ్ధిదారులుపాల్గొన్నారు.

ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల పరిధిలోని ఖాదర్పూర్‌లో జలజీవన్ మిషన్ పథకం క్రింద పైప్లైన్ పనులను ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఇష్టారాజ్యంగా చేస్తూ ప్రజాదానాన్ని లూటీ చేస్తున్నారని మండలంలో విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ రవితేజ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై గుట్టు చప్పుడు లేకుండా కోట్లాది రూపాయల పనులను మంజూరు చేయించి పైప్లైన్ ఉన్న కాసుల కోసం కక్కుర్తి పడి మరో పక్కన రెండో పైప్లైన్ వేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఖాద ర్పూర్లో రెండు బోర్లు మోటర్లు ఉండగా ఆ మోటార్లకు త్రీఫేస్ కనెక్షన్ ఇవ్వడంతో గ్రామంలోకి దళితవాడకు నీరు సరిపోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేస్తే అందరికీ సమృద్ధిగా నీరు సరిపోతాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు .సమస్య ఇలా ఉండగా ఆర్డబ్ల్యూఎఫ్ఏఈ పథకాల మంజూరు గురించి ఎవరికి చెప్పకుండా జెసిబి లతో తనకు ఇష్టం వచ్చినట్లు కాలువ తీసుకుంటూ వెళ్లడంతో ప్రస్తుతమున్న పైప్ లైన్ పగిలిపోయి రెండు రోజులుగా దళిత వాడకు త్రాగేందుకు నీరు లేక విలవిలాడిపోతున్నామని వాపోతున్నారు. ఖాదర్ పూర్ దళితవాడకు ఇప్పటికే రెండు పైపులైన్లు ఉండగా, ఒక పైప్ లైన్ ఆర్డబ్ల్యూ అధికారుల పుణ్యమా అని నిరుపయోగంగా మారిందని.... ఇప్పుడు మూడో పైప్ లైన్ వేయడం హాస్యా స్పదమ న్నారు. ఇలాగే చిలక పాడు పంచాయతీ శెట్టి సముద్రంలో కూడా సర్పంచికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రాత్రికి రాత్రే పైప్‌లైన్ వేయడం కొసమెరుపు....ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పం దించి మర్రిపాడు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చేస్తున్న పనులపై తక్షణమే విచారణ జరపాలని లేక పోతే ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీ రవ్వె అవకాశం ఉందని విజ్ఞప్తి చేశారు.

స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ ప్రారంభం



విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల వ్యాప్తంగా స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ బుధవారం ఎం ఈ ఓ(టు) రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ మూడు రోజులపాటు మండల స్థాయిలో సెలక్షన్ చేయబడుతుందని అండర్ 14 అండర్ 17 విద్యార్థులను ఎంపిక చేసి 20వ తేదీన జరిగే నియోజకవర్గం స్థాయిలో ఎంపికైన విద్యార్థులను తీసుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు .ఈ గేమ్స్ లో వాలీబాల్ టెన్నిస్ కోకో తదితర అటలపోటీలను నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డేవిడ్, ఉపాధ్యాయులు రాదాయ్య, అన్నమాల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అలాగే మంచి మూర్తిత్వం పొందాలని క్రీడల ద్వారా నాయకత్వం సమిష్టి కృషితో పాటు అనేక మంచి లక్షణాలు పెంపొందించుకోవచ్చునని తెలిపారు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుబల్లి నందు మండల స్థాయి పాఠశాలల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 మరియు 14 బాల, బాలికల 9 క్రీడలకు సంబంధించిన సెలక్షన్స్ ను గౌరవ విద్యాశాఖ అధికారులు దిలీప్ కుమార్ , రత్నం రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు.సెలక్షన్స్ లో మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి దాదాపు 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ సెలక్షన్స్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పెనుబల్లి గ్రామ సర్పంచ్ . పెంచలయ్య మండల విద్యాశాఖ అధికారి దిలీప్ కుమార్ ,రెండవ మండల విద్యాశాఖ అధికారి పి.వి. రత్నం , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత కృష్ణ ,విద్యకమిటి ఛైర్మెన్ కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సెలక్షన్స్ కార్యక్రమంలో మండలం లోని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు సెలెక్షన్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు.

పరిశ్రమల ఏర్పాటు వల్ల ఇబ్బందులు పడుతున్న

గ్రామస్తులకు పునరావాసం

----- మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి -----

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నేలటూరులోపరిశ్రమల ఏర్పాటువల్ల ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకుపునరావాసం కోసం అవసరమైన నిధులు వెంటనే కలెక్టర్ కార్యాలయ ఖాతాలో జమ చేయాలని వ్యవ సాయ, సహకార , మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సెంకార్ప్ , జెన్కోకం పెనీలప్రతినిధులను ఆదేశిం చారు జిల్లా పరిషత్ సమావేశపు మినీహాలులో, నేలటూరు పునరా వాసం, సర్వేపల్లి నియోజకవర్గంలో గృహ నిర్మాణం,ల్యాండ్ఎక్విజేషన్ తదితర అంశాలపైమంత్రిగోవర్ధన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ,జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మానాద్,ఆర్డీవో మాలోలతో కలిసిన మావే శంనిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పవర్ ప్రాజెక్టులు, కంపెనీలు, పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆగ్రామ ప్రజలను పట్టించుకోకుండా వ్యాపారాలు చేసుకుంటూ లాభాలు అర్జిస్తున్నారని కంపెనీ ప్రతునిదులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కంపెనీ ఎండి లతో మాట్లాడి ఆ గ్రామాల ప్రజలకు స్థలాలు సేకరించి ఇవ్వడం కోసంఒక్కోకంపెనీముందుగా పదికోట్లు వంతున కలెక్టర్ కార్యాలయం ఖాతాలో జమ చేయాలని అన్నారు. కంపెనీలు హామీ ఇచ్చిన ప్రకారం సహకారం అందించక పోవడంతో అక్కడి ప్రజలు చాలా అసహనంతో ఉన్నారని వారిని నాదుకోవడానికి కంపెనీ లు తమ వంతు సహకారం అందించాలన్నారు. కంపెనీ నష్టాల్లో ఉన్నా యని ప్రతినిధులు తెలపడంతో మీ లాభనష్టాలతో ఆ ప్రాంత ప్రజలకు ప్రభుత్వా నికి సంబంధం లేదని కంపెనీ యాజ మాన్యాలతో మాట్లాడి వెంటనే చెల్లిం చాలని కంపెనీలకు సూచించారు. ఆ గ్రామాల ప్రజలను సంతృప్తి పరచక పోతే భవిష్యత్తులో ఒక ఎకరా కూడా అక్కడ మీరు భూమి తీసుకోలేరని అన్నారు. ఆప్రాంతంలో ఏర్పాటైన పరిశ్రమల యాజమాన్యం స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు కల్పిస్తున్నదో లేదో పరిశీలించి ఇవ్వకపోతే నోటీ సులు జారీ చేయాలని జీఎం ఇండస్ట్రీస్ సుధాకర్ ను మంత్రి ఆదేశిం చారు.లబ్ధిదారుల వద్ద తీసుకున్న మొత్తం తిరిగి వెనక్కి ఇప్పించాలని లేదా కట్టించే బాధ్యత హౌసింగ్ ఏఈలు తీసుకోవాలన్నారు .సైదాపురం పొదల కూరు మనుబోలు మండలాల తాసిల్దార్లు, ప్రాజెక్ట్ ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములు సాగులో ఉన్నాయో లేదో పరిశీలించి ల్యాండ్ అక్విజిషన్ వేగవంతం చేయా లన్నారు. దేగపూడి ,గండేపల్లి కాలువ లపై ట్రక్కర్లు ఆయకట్టు కాల్వలప నులుమొదలు పెట్టిమూడు నెలల్లో ఒకరూపంతీసుకురావాలన్నారు.

చంద్రబాబు నాయుడు అరెస్టుతో

వైసిపికి ఎటువంటి సంబంధం లేదు: ఎంపీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు సంబంధించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదనినెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొ న్నారు. నెల్లూరు నగరంలోని నివాసంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టుపై వైయస్సార్సీపీ పై దుష్ప్ర చారం చేయడం తగద న్నారు. తమకుఎలాంటి రాజకీయ కక్షలేదన్నారు.చంద్రబాబు నాయుడు అరెస్టు అన్యాయమని, వైయ స్సార్సీపిప్రభుత్వం కక్షకట్టి చేసిందనితెలుగుదేశంపార్టీనేతలుమాట్లాడడంసరైనదికాదని పేర్కొన్నారు.అన్ని ఆధారాలతోనేదర్యాప్తుసంస్థలు సిఐడి అధికారులుచంద్రబాబునాయుడును అరెస్ట్ చేశారన్నారు.

ఇష్టంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు వుంటుంది

తల్లిదండ్రులు పిల్లలకువిలువల గురించి అవగాహన కల్పించాలి
- బదలీపై వెళుతున్న ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర - రాపూరు:చెట్టు వేర్లు చేదుగా ఉంటాయని ఆ చెట్టు ను నరికేస్తామా? నరకం ఎందు కంటే ఆ చెట్టు యొక్క ఫలాలు రకరకాల రుచులతో మనకు ఆ హారంగా అందిస్తాయని, అలాగే పిల్లలకు చిన్నతనం నుంచే కష్టపడుతూ ఇష్టంతో చదివితేఉజ్వ ల భవిష్యత్తు ఉంటుందని బ్రా ప్రవాస భారతీ యులు సీనియర్ ఇంజనీర్ సయ్యద్ జలీల్అహమ్మద్ పేర్కొన్నారు. బుధవారం రాపూరు మండలం సిద్దవరం ఎంపీపీ ఎస్.మెయిన్ పాఠశాలలో ఎంటిఎస్ ఉపాధ్యాయు లుగా పనిచేస్తూ రాపూరు పట్ట ణంలోని న్యూ ఎస్సీ కాలనీ ఎం పీపీ ఎస్ పాఠశాలకు పని సర్దుబాటులో భాగంగా బదిలీ అయిన షేక్ మన్నూరు. గౌస్మహి ద్దీన్‌కు ప్రధానోపాధ్యాయిని, విద్యార్థులు, తల్లిదండ్రులు సం యుక్తంగా ఘన వీడ్కోలు పలికారు.పా ఠశాల ప్రధానో పాధ్యాయుని సయ్యద్ షకీలా మాట్లాడుతూ స్వల్ప కాలంలో పిల్లలతో గౌస్ మాస్టర్ మమేకమ య్యారన్నారు. ఈ సందర్భంగా చిట్టి చేతులతో పిల్లలు గౌస్ మాస్టర్‌కు శాలువా కప్పి ఘనంగా స న్మానించారు. విద్యార్థులకు కేకులు,చాక్లెట్లు, అరటిపళ్ళు , బిస్కెట్లు, పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లి దండ్రులుఏజెన్సీసిబ్బందిరేణుక జయమ్మ పాల్గొన్నారు.

పార్టీకి అందించిన సేవలను గుర్తించిన అధిష్టానం

రాష్ట్ర ఐటీ వింగ్ జోనల్ 6ఇంచార్జ్‌గా వెంకటసుబ్బయ్య నియామకం...

ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని వెల్లడి...

విశాలాంధ్ర - మర్రిపాడు: రాష్ట్ర ఐటీ వింగ్ జోనల్ 6(నెల్లూరు, వైఎస్ఆర్, తిరుపతి జిల్లాల)ఇంచార్జ్ గా నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం సింగణ పల్లి గ్రామ వాసి వెంకటసుబ్బయ్య ను నియమిస్తూ వైసీపీ పార్టీ ఆదేశాలు జారీచేసింది.వెంకటసుబ్బయ్య ఓ పేద మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. మొదటి నుండి రాజశేఖర్ రెడ్డి అభిమానిగా ఆయన మరణాంతరం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెన్నంటే నడుస్తూ పార్టీ బలోపేతం కోసం కృషిచేశారు. ఆవిర్భావం మొదటి నుండి పార్టీని కనిపె ట్టుకొని మేకపాటి కుటుంబాన్ని నమ్ముకుందకు ఫలితం లభించినట్లయింది. సేవలను గుర్తించి రాష్ట్ర కేడర్ పదవి ఇవ్వడం పై వెంకటసుబ్బయ్యసంతోష వ్యక్తం చేశారు. ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని వెల్లడించారు. అలాగే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి, వైసీపీ రాష్ట్రఐటివింగ్‌ప్రసిడెంట్ సునీల్‌కుమార్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి ధన్యవాధాలు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏపిపిటిడిలో ఎన్ఎంయుప గుర్తింపుకు సంబరాలు

విశాలాంధ్ర - రాపూరు: రాష్ట్రపభుత్వం ఏపిపిటిడి లో నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియే షన్ నకు ఈ నెల 12 వతేది మంగళవారం గుర్తింపు జీవో వచ్చినందున.రాపూరు లోని ఏపీఎస్ ఆర్టీసి డిపోలో సంబరాలు జరుపుకొన్నామని డిపో ఎన్ఎం యుఏ కార్యదర్శి ఏవి రమణయ్య తెలియ జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం గుర్తింపు జీవో రావడం జరిగిందని. ఈ సందర్భంగా బుధవారం రాపూరు ఆర్టీసీడిపోలో సభ్యులతో గెట్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని 2020 జనవరి1వతేది ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అయినదని ఈనెల 12 వతేది మంగళవారం ఎన్ఎం యుఏకి గుర్తిం పు జీవో రావడం జరిగిందని, గుర్తింపు నిచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజెస్తున్నమని, అలాగే ఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసులకు, జనరల్ సెక్ర టరీ శివారెడ్డికి కృతజ్ఞతలు తెలియజెస్తున్నామని మరియు గుర్తింపు కోరకు అహర్నిశలు కృషిచేసిన అసో సియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.రమణా రెడ్డి,ప్రదాన కార్యదర్శి వై.శ్రీనివా సరావుకు ధన్యవా దాలు తెలియజెసి స్వీట్లు పంచి,బాణాసంచారలతో సంబరాలు జరుపు కోన్నారు. ఈ కార్యక్రమము లో అసోసి యేషన్ అధ్యక్షులు ఎస్.కె.గౌస్‌మొహియుద్దీన్, భాస్కర్‌శీనయ్య, అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం: ఎంపీడీఓ

విశాలాంధ్ర - చిట్రగుంట : ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యంఅందించడమే జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమంముఖ్యఉద్దేశమని బోగోలుఎంపీడీఓ అమ్మిశెట్టి వెంకటసుబ్బారావ్ తెలిపారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోఏర్పాటుచేసినఐసిడియస్ సూపర్ వైజర్లు ఏఎన్ఎం, పంచాయితీ కార్యదర్శులకు జగనన్నఆరోగ్యసురక్షకార్యక్రమంపై అవగాహనసద స్సు ను మండలప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ నిత్యఆధ్వర్యంలో నిర్వహించారు. అత్యవసర దీర్ఘకాలికవ్యాధులకు ఆరోగ్యశ్రీవర్తించే ఆసుపత్రులకు రెఫర్ చేయడంజరుగుతుందని తెలిపారు. ఈసర్వే జరపడంవల్ల ప్రతిగ్రామములోఎటువంటి వ్యాధులకుప్రజలు గురవుతున్నారు? వారికి ఎటు వంటి వైద్యచికిత్సలు అందించాలనేవిషయాలనుగుర్తించి అవసరమైతేశస్త్రచికిత్సకూడాచేయిస్థామని తెలిపారుతెలిపారు. పై కార్యక్రమంలో అందరుమం డలస్థా యిఅధికారులుపంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్

విశాలాంధ్ర- చిట్రగుంట: వైకాపా ప్రభుత్వం కుల మతభేదాలకు రాజకీయాలకు అతీతంగా అర్హుడైన ప్రతిపేదవాడికిపెన్షన్అందించే కార్యక్రమం చేపట్టిందనిగత ప్రభుత్వహయాంలో జన్మ భూమి కమిటీలుసి ఫారసుమేరకుఏ కొద్దిమంది కోపెన్షన్ వచ్చేదని జగన్మోహన్ రెడ్డిముఖ్యమంత్రి అయిన తర్వాతరాజకీ యపార్టీల తారతమ్యంలేకుండా అర్హులైన లబ్ధిదారులందరిఖాతాలకునేరుగా నగదుజమచేయడం జరిగిందని బోగోలువైకాపా మండల కన్వీనర్ మద్దిబోయినవీరరఘుఅన్నాడు బోగోలుమేజర్ పంచాయతీ కార్యాలయంఆవరణలో బుధవారం ఏర్పాటుచేసిననూతన పెన్షన్లపంపిణీకార్యక్రమంలో ఆయనమా ట్లాడు తూగతంలోవచ్చే పెన్షన్లుకా కుండా బోగోలు మండలానికికొత్తగా319పెన్షన్లు వచ్చాయనివాటిలో ఒక్కబో గోలు పంచాయతీ కే61పెన్షన్లు వచ్చాయనివాటినివాలంటర్లు సచివాలయసిబ్బందిసహాయంతో లబ్ధిదారులఇంటికిచేర్చడం జరిగింద న్నారుపైకార్యక్రమంలో జడ్పిటిసిమద్దిబోయినకీర్తన సర్పంచ్ పందిపాటి అనిత మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు ఎంపీటీసీమంద కౌసల్య కోఆప్షన్ సభ్యుడు నాయబ్ రసూల్ సచివాలయ కార్యదర్శులుజయలక్ష్మి, సుబ్బరాయుడు సీనియర్ నాయకులు తుమ్మల రమణయ్య వర్రిఅంకులయ్య తదితరులు పాల్గొన్నారు

త్వరలోనే బాబు బయటకు వస్తారు

- కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

---- నెల్లూరు రిలే దీక్షలో టీడీపీ నేతలు ----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్య క్షుడు చంద్రబాబు నాయుడుఅక్రమ అరెస్టుకునిరసనగారాష్ట్ర తెలు గుదేశం పార్టీపిలుపుమేరకుమాజీమంత్రి నారాయణ ఆదేశాలతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరులోని గాంధీ బొమ్మ సెంటర్లో రిలే నిరాహార దీక్ష జరిగింది. ఈదీక్షలోపెద్ద సంఖ్యలో టీడీపీనాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొని దీక్షకి సంఘీభావం తెలిపారు.అందరూ నల్ల కండువాలు ధరించినిరసన తెలియజేశారు. రాష్ట్రప్రభుత్వానికి సీఎం జగన్మోహన్‌రెడ్డికివ్యతిరేకంగాపెద్దఎత్తుననినాదాలుచేశారు. రాజకీయకక్షతోనే చంద్రబాబుపై కేసులు పెట్టి అక్రమంగా జైల్లో పెట్టారని మండిపడ్డారు.తెలుగుదేశంపార్టీకి పెరుగుతున్న ప్రజాద రణచూసి ఓర్వలేకకేసులుపెడుతున్నారని చెప్పారు. చంద్రబాబు జైలు నుంచి బయటికి వచ్చేవరకు దీక్షలను కొనసాగిస్తామని టీడీపీనేతలుస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పనబాకలక్ష్మీ, నగరానికి చెందిన తెలుగు దేశం నాయకులు మధు ధర్మవరపు సుబ్బారావు కవిర శ్రీనివాసులులతోపాటుపలువురు మహిళానా యకురాలు, మాజీకార్పొరేటర్లు పెద్దసంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్.సి.సి క్యాడట్ చరిణికి అభినందనలు



విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఎన్ సి సి కార్యాలయం వద్ద నిర్వహించ బడిన ఆర్డిసి క్యాంపు 2024 కేడేట్ల ఎంపిక సందర్భంగా ఇటీవలనేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ప్రతిభా పరీక్షలో నగరంలోని కేఎన్ఆర్ నగర పాలక ఉన్నతపాఠశాలవిద్యార్థినిసాయ చరణి180మార్కులకుగాను 155మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన శుభ సందర్భంగా నెల్లూరు 10 ఆంధ్ర నౌకా దళం విభాగాధిపతి లెఫ్టినెంట్ కమాండర్ వినయ్ రామచంద్రన్ కే. ఎన్. ఆర్. నగర పాలక ఉన్నత పాఠశాల అసోసియేట్ ఎన్. సి.సి.ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు వివిధ పాఠశాలల ఎన్‌సిసి కేడేట్ల సమక్షంలో చరిణిని శాలువా కప్పి అభినందించారు.భవిష్యత్తులో మరెంతో ఉన్నత స్థాయికి ఎదగాలని నీలాంటికేడేట్లుఎన్‌సిసి.కి ఎంతో గర్వకారణం అనిఅభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి.సెకండ్ ఆఫీసర్ సి.వి.నాగరాజు, థర్డ్ ఆఫీసర్ మస్తా న య్య తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ పంపిణీ



విశాలాంధ్ర -మనుబోలు: రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు జట్ల కొండూరు పంచాయతీ గోవిందరాజుపురం గ్రామంలో బుధవారం నూతనంగా మంజూరైన పెన్షన్లు పంపిణీ చేసిన సోషల్ మీడియా కన్వీనర్ గుంజి రమేష్ మరియు వాలంటీర్ మమత గోవిందరాజపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు కాకాణిగోవర్ధన్‌రెడ్డి ఆశీస్సులతో గ్రామంలో ఏసమస్య లేకుండా అభివృద్ధి చేసుకుంటున్నామని 2024లో గోవర్ధనన్నకి జట్ల కొండూరు పంచాయతీ లో అత్యధిక ఓట్లు మెజార్టీ తో గెలిపించు కుంటామన్నారు.

విజయవంతంగా విజయ్ ఐక్యత పదం పాదయాత్ర

విశాలాంధ్ర - లింగసముద్రం : మాజీ రాష్ట్ర ఐఏఎస్ అధికారి విజయకుమార్ రాష్ట్రవ్యాప్తంగా అణగారిన బలహీన వర్గాలు పేద వర్గాల సమస్యల పరిష్కారం మే లక్ష్యంగా వారిలో చైతన్యం అందించేందుకు చేపట్టిన ఐక్యత విజయ పదం పాదయాత్ర మండలంలో విజయవంతంగా కొనసాగింది ఈ నేపథ్యంలో గురువారం ఆ పెంట్రాల పంచాయతీలో సమాజంలో ఎవరికి పట్టని వెనుకబడిన పాముల సామాజిక వర్గ ప్రజలు అధికంగా ఉండే కాలనీ వద్దకు విజయకుమార్ చేరుకొని వారి సమస్యలు వారి బిడ్డల విద్య ప్రభుత్వ సహా య సహకారాలు దాడులు తదితర అంశాల గురించి వారితో సుదీర్ఘంగా చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనకబడిన వర్గాలమని అధైర్యపడవద్దని రాజ్యాంగం ద్వారా మీకు అందరితో సమా నంగా హక్కులు ఉన్నాయని ఆ వాస్తవాలను మీరు గుర్తించుకొని మిగిలిన బలహీన వర్గాలతో కలసి ఐక్యంగా ముందుకు సాగితే భవిష్యత్తు మీదే అని భరోసా ఇచ్చారు ఈ విధమైన మాటలతో వారిలో చైతన్యంతో పాటు నూతన ఆలోచనల ఆవిష్కరణకు విజయ్ కుమార్ అడుగులు నాంది పలికాయి ఈ సందర్భంగా విజయ్ కుమార్ తో మాజీ ఎంపీపీ పూరి మెట్ల బాలకోటయ్య దళిత ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు

కొత్త పింఛన్లు పంపిణీ



విశాలాంధ్ర - వలేటివారిపాలెం: మండలంలోని కొండసముద్రం గ్రామంలోని సచివాలయం వద్ద బుధవా రం గ్రామ సర్పంచ్ మన్నం వెంగమ్మ మరియు వైసిపి నాయకులు మన్నం వెంకట రమేష్ నూతనంగా మంజూరైన పింఛన్ లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల,మతాలకు,పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిదే అన్నారు.కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి : ఎమ్మార్పీస్

విశాలాంధ్ర - కావలి: సెప్టెంబర్ 18 నుండి జరగబోయే అత్యవసర పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీక రణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీస్, ఎంఎస్పి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి నాయ కులు మాదిగలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరుతూ మా అధినేత మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలు పుమేరకు నియోజకవర్గ స్థాయి రిలే నిరాహారదీక్ష చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ కన్వీనర అక్కిలగుంట ఏసు రత్నం మాదిగ, ఎంఎస్పి మండల కన్వీనర్ శివయ్య మాదిగ, బోయిన మనోహర్ మాదిగ, మంద రసూల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

రూ.1.98 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవం



విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : రాష్ట్రంలో రైతుబజార్లఅభివృద్ధికి చర్యలుతీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవ సాయ, సహకారమార్కెటింగ్,ఫుడ్ప్రాసెసింగ్ శాఖమంత్రికాకాణిగోవర్ధన్‌రెడ్డిపేర్కొన్నారు బుధవారం పొదల కూరు మండల కేంద్రంలోరూ1.98కోట్లవిలువైనఅభివృద్ధిపనులకుమంత్రిప్రారంభోత్సవాలు చేశారు. పొద లకూరు బస్టాండ్ సెంటర్లోనూతనంగా నిర్మించిన సచివాలయభవనం,అంతర్గత సిమెంట్ రోడ్లు, సైడ్కాలు వలు,రైతు బజార్ ను మంత్రి ప్రారంభించారు ఈసందర్భంగా ఏర్పాటు చేసినసభలో మంత్రి మాట్లాడుతూ దళారుల ప్రమేయంలేకుండా తమపంటనురైతులునేరుగా విక్రయించుకునేందుకు ,ప్రజల కునాణ్యమైన కూరగాయలు తక్కువధరకు అందించాలనే లక్ష్యంతోరాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లను అభివృద్ధిచేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే105 రైతుబజార్లు ఉండగామరో 54 కొత్త రైతుబజార్లనునిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇందులో19 రైతుబజార్ల నిర్మాణంపూర్తికాగా, 35పురోగతిలో ఉన్నాయనిచెప్పారురూ.4.50 కోట్లతో రైతు బజార్లకు మౌలిక వసతులు కల్పించిపునర్నిర్మించినట్లుమంత్రి చెప్పారు.తానుమంత్రిగా బాధ్యతలు చేపట్టినతర్వాతవ్యవసాయ మార్కెటింగ్శాఖకుసంబంధించి సర్వేపల్లి నియోజకవర్గంలోరూ15.64 కోట్లతో అభివృద్ధిపనులుచేపట్టినట్లు మంత్రి చెప్పారు రాష్ట్రంలోని175నియోజకవర్గాల్లో అత్యధికంగా సర్వేపల్లి నియోజకవర్గం లోనే రూ.430 కోట్లతో సిమెంట్ రోడ్లు డ్రైన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు పొదలకూరు మండలంలో గడపగడపకుమన ప్రభుత్వంకార్యక్రమంలోఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. ఇటీవల మరో13 కోట్లతో ప్రజలుకోరిన అభివృద్ధి పనులు చేపట్టామన్నారు సంక్షేమ కార్యక్రమాలతోపాటుసర్వేపల్లి నియోజకవర్గప్రజలు కోరు కున్న అభివృద్ధి కార్యక్రమాలను సత్వరంచేపట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రిచెప్పారు ఎన్నికలస మయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని మంత్రిపునరు ద్ఘాటించారు. రాష్ట్రంలో పెద్దఎత్తునసంక్షేమ పథకాలు అమ లు చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతు న్నట్లు చెప్పా రు.సంక్షేమ పథకాలతో మీ కుటుంబానికి మంచి జరిగితే మీ బిడ్డను ఆశీర్వదించండి అని అడిగిన ధైర్యం, దమ్మున్న ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని మంత్రి చెప్పారు. ప్రజలందరూ కూడా ప్రజా సంక్షేమా నికి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.తొలుత పొదలకూ రుకు విచ్చేసిన మంత్రికి స్థానిక ప్రజా ప్రతినిధులు,ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతుబజార్ల సీఈవో నందకిషోర్ రెడ్డి,మార్కెటింగ్ శాఖజెడిశ్రీనివాసరావు,ఏడి అనిత, డిఈ నారాయణ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దమల్లు రత్నమ్మ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసులు, ఎంపీడీవో నగేష్ కుమారి,తాసిల్దార్ వీరవసంత కుమార్,స్థానికప్రజాప్రతినిధులు, మండలస్థాయిఅధికారులుపాల్గొన్నారు.

మొదటి రోజు రిలే నిరాహార దీక్షను విరమించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో బుధవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ప్రారంభించిన రిలే నిరాహార దీక్షను సాయంత్రం విరమించారు. భారీ సంఖ్యలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నటువంటి కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమక్షంలో సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, కొప్పోర్తి నాగరాజు వీరికి మద్దతు తెలుపు తూ నిమ్మరసాన్ని అందించి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, ఈ రిలే నిరాహార దీక్షలను చేపట్టామని, చంద్రబాబు నాయుడుకి బెయిల్ వచ్చేవరకు దీక్షలను కొనసాగిస్తామని తెలియజేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని, ఆ సంఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. మిత్రపక్షాల వారు, ప్రజా సంఘాల నాయకులు మాకు మద్దతు తెలపడం ఆనందంగా ఉందన్నారు. చిన్న మచ్చ కూడా లేనటువంటి చంద్రబాబుపై ఇటువంటి నేరారోపణలు చేయడం వైసిపి దుర్మార్గపు పాలనకు నిదర్శనమన్నారు. 16 నెలలు జైలు జీవితం అనుభవించిన జగన్మోహన్ రెడ్డి దొంగ కాబట్టి అందరిని దొంగలుగా చేయాలని ఇటువంటి చర్యలు చేపడుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఒకవైపు, మరోవైపు లోకేష్ ప్రజాదరణ పొందుతున్న విషయాన్ని జీర్ణించుకోలేక కుట్రపన్ని ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఈరోజు మన చట్టాలు, రాజ్యాంగాలతో సంబంధంలేని ప్రభుత్వ పాలనను చూస్తున్నామన్నారు. తమ అరెస్టులకు బెదిరింపులకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భయపడే రోజులు పోయాయన్నారు. పోలీసులను నీ గుమస్తాలుగా ఉపయోగించుకోవడం మానుకోవాలని వైసిపి నాయకులకు హితువు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, కార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో జరిగే సభను జయప్రదం చేయండి: జీవీబీ కుమార్

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 14 నుండి 17వ తేదీ వరకు నెల్లూరులో జరుగుతున్న ఆల్ ఇండియా భవన నిర్మాణ కార్మికుల కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు నెల్లూరు జిల్లా నాయకులు జీవీబీకుమార్ కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘ బహిరంగ సభ కు సమీకరణలో భాగంగా వలేటివారిపాలెం మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా స్థానిక సిఐటియు నాయకులు మంగి జక్రయ్య,నేలకూరి వెంకటేశ్వర్లు, మన్నేపల్లి అనిల్ కుమార్ తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న బేల్దారులకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలన్నీ తిరిగి వర్తింపజేసి వారిని ఆదుకోవాలని సిఐటియు నాయకులు జీవీబీకుమార్ కోరారు. బహిరంగ సభ ప్రిపరేషన్ సమావేశానికి సిఐటియు మండల కార్యదర్శి సాధు చెన్నకేశవులు, ప్రజా సంఘాల నాయకులు దువ్వూరి జాన్,పల్రె భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగ ఆమరణ నిరాహార దీక్ష

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టిన తెలుగు తమ్ముళ్లు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ పిలుపుమేరకు ఆయన కార్యాలయం వద్ద తెలుగు తమ్ముళ్లు బుధవారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ముందుగా కార్యక్రమాన్ని సంగా రాముకు బత్తిన వెంకటేశ్వర్లు పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సైకో పోవాలి సైకిల్ రావాలంటూ టిడిపి నాయకులు నినాదాలు చేశారు. ఏ రాజకీయ మచ్చ లేని చంద్రబాబు నాయుడు పై దురుద్దేశంతో, వచ్చే ఎన్నికల్లో తమ పార్టీకి డిపాజిట్ దక్కే అవకాశం లేదని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసును బనాయించి అరెస్టు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. స్కిల్ డెవలప్మెంట్ విషయంలో ఎటువంటి అక్రమాలు జరగలేదని ఆ సంస్థ ప్రతినిధులు బహిర్గతంగా ప్రకటిస్తున్న చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. న్యాయస్థానాలు అందరికీ ఒకలాగే పని చేయాలి కానీ అధికారంలో ఉన్న వారికి మాత్రమే చట్టం చుట్టంలా మారిందని ఆరోపించారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించిన తమ నాయకుడు మచ్చ లేని చంద్రుడీలా బయటికి వస్తారని అన్నారు. అక్రమ కేసులు బనాయించి తమ నాయకుడు చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టిన వైసిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఆమరణ నిరాహార దీక్షలో మాదాల రవీంద్ర, పాలడుగు మనోజ్, నల్లమోతు శ్రీహరి, సంగ రాము, కందుకూరు మండల ప్రధాన కార్యదర్శి కల్వకూరి మణికుమార్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షేత్ర సహాయకులసమస్యలపై వినతిపత్రం

విశాలాంధ్ర - బిట్రగుంట : రాష్ట్రంలో గత17 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతోకాలం నెట్టుకొస్తున జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకంక్షేత్ర సహాయకులుతమసమస్యల సాధనకై బుధవారంమండల పరిషత్ అభివృద్ధిఅధికారి వెంకట సుబ్బారావుకువినతిపత్రం సమర్పించారు ఈసందర్భంగా వారుమాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కరువు నుండిఉపశమనం కలిగించేందుకు కుటుంబానికివందరోజులుపని కల్పిస్తూతాముమాత్రంచాలీచాలని జీతాలతోకుటుంబపోషణభారమై నిత్యంనరకం అనుభవిస్తున్నామన్నారు ఇకనైనా రాష్ట్రప్రభుత్వం తమ కష్టాన్ని గుర్తించి ఉద్యోగభద్రత కల్పించడంతోపాటు 26 వేల రూపాయల కనీసవేతనం నగదు రహితవైద్యసదుపాయం పని దినాలటార్గెట్ నుండి మినహాయింపు కల్పించాలనే డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవోకుఅందజేశారు పై కార్యక్రమంలో మండలంలోని క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు

ప్రకాశం డిప్లొమా విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ పత్రాలకు హామీ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ విద్యార్థులకు నాలుగు రోజుల వర్క్ షాప్ బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో విశిష్ట ఇన్నోవేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. సాయి సాందీప్ ఈ వర్క్ షాప్ ద్వారా ప్రకాశం డిప్లొమా విద్యార్థులకు ప్రత్యేకంగా ఐ.యస్.ఓ మరియు కేంద్ర ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఇన్నోవేటర్ సర్టిఫికేట్ ను అందజేస్తామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ఇన్నోవేటర్స్ వెబ్ సైట్ నందు మెంబర్ షిప్ ను కూడా అందజేస్తామన్నారు. ప్రతిభ కనబర్చిన డిప్లొమా విద్యార్థులకు ట్రైనింగ్ మరియు ఉద్యోగ కల్పన భరోసాని ప్రకటించారు. కాలేజ్ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి ఈ వర్క్ షాప్ ను క్రమశిక్షణతో విజయవంతంగా పూర్తి చేసి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. డిప్లొమా విద్యార్థులు రేజ్యూం లో వారు పాల్గొన్న సాంకేతిక వర్క్ షాప్ లను, ఇన్నోవేటర్ సర్టిఫికెట్ లను పొందు పరిచి, కోర్ మల్టీ నేషనల్ కంపెనీలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలను దక్కించుకోవచ్చు అన్నారు. విశిష్ట సంస్థ ఇస్తున్న మెంబర్ షిప్ ద్వారా ఇన్నోవేటర్స్ వెబ్ సైట్ ని పరిశోధించి డిప్లొమా విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను చేయాలని సూచించారు. డిప్లొమా స్థాయి లోనే ఇంజినీరింగ్ విద్యార్థులతో ధీటుగా వర్క్ షాప్ లు, ఉన్నత ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే తపన, దృఢ సంకల్పంతో ప్రకాశం కాలేజ్ యాజమాన్యం ఉండడం విద్యార్థులకు ఒక గొప్ప వరం అని కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రవి కుమార్ ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సంస్థ టెక్నికల్ డైరెక్టర్ శాస్త్రి, ఈసీఈ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ వీకే రావు, డాక్టర్ కె.హనుమంతరావు, అసోసియేట్ ప్రొఫెసర్లు శ్రీకాంత్, కిషోర్ కృష్ణ, రసూల్, మస్తాన్ వలీ, పావని మరియు మౌనికలు పాల్గొన్నారు.

33వ వార్డులో నూతన పింఛన్లు అందజేత



విశాలాంధ్ర - కావలి : స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో 33వ వార్డు సచివా లయం నందు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. లబ్ధిదారులు కర్నాటి వెంకటేశ్వర్లు, నాగసూరి సత్యం, ఆకులూరి వెంకటేశ్వర్లు కు నూతన పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వార్డు ఇంచార్జ్ అమరా యాదగిరి సుబ్బరాయుడు గుప్తా మాట్లా డుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ, ప్రతి ఒక్క పథకం వాలంటీర్ల ద్వారా గడప వద్దకే అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది రాజేష్, వీఆర్వో శీను, ఏడుకొండలు, శ్రీకాంత్, వార్డు వాలంటీర్లు పల్నాటి శిరీష, ఆనాల కవిత, అబ్దుల్ రెహమాన్, వైసిపి నాయకులు, గృహ సారథులు కంది శెట్టి రాఘవేంద్ర, చిల్లర నరసింహారావు, కాసా విజయ్, తదితరులు పాల్గొన్నారు.

గూడ్స్ రైలు ఎక్కిన యువకుడు - షాక్ కొట్టడంతో తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - కావలి: స్థానిక రైల్వే స్టేషన్ లో నాల్గవ నంబర్ ఫ్లాట్ ఫారం మీద ఉన్న గూడ్స్ ట్రైన్ పైకి ఎక్కిన యువకుడికి తీవ్ర గాయాలు అయినవి. పట్టణానికి చెందిన పాలకీర్తి అఖిల్(16) గూడ్స్ ట్రైన్ ఎక్కడంతో హై వోల్టేజ్ కారణంగా విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాలు అయినవి. వెంటనే అతడిని రైల్వే సిబ్బంది 108 వాహనం ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారని కావలి రైల్వే ఎస్సై టి.అరుణ కుమారి తెలిపారు.

జగన్ జైలు కెళ్లడం తథ్యం

34చంద్రబాబుది స్కిల్ డెవలప్ మెంట్ ...

జగన్ రెడ్డిది కిల్ డెవలప్ మెంట్ ..

- జగన్మోహన్ రెడ్డిపై విరుచుకుపడ్డ ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు, కందుకూరులో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ప్రజలు భారీగా తరలివచ్చి సంఘీభావం తెలిపారు. నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుసారథ్యంలో, కందుకూరులోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన ప్రారంభమైన దీక్షలకు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తరలి వచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాంసహా పలువురు ముఖ్య నేతలు దీక్షలో కూర్చున్నారు. ముందుగా పార్టీ నేతలు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి రామయ్య, ఘట్టమనేని చెంచురామయ్య తదితరులు దీక్షలను ప్రారంభించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన దీక్షలు, సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగాయి. దీక్షల తొలిరోజు వలేటివారిపాలెం మండలానికి చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు అధిక సం ఖ్యలో తరలివచ్చారు. పార్టీ శ్రేణులతో పాటు వివిధ వర్గాల ప్రజలు కూడా దీక్షలకు మద్దతు తెలిపారు. ప్రకాశంజిల్లా లీగల్సెల్అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో న్యాయ వాదు లు బెజవాడ కృష్ణయ్య, వలేటి శ్రీధర్ నాయుడు, మురళీధర్, శంషుద్దీన్, వెంకటేశ్వరరావు, తదితరులు శిబిరం వద్దకు వచ్చి దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. సాయంత్రం శివరాం గారు, నాగేశ్వరరావుకి, ఇతర నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విర మింప చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసు విషయంలో చంద్రబాబు నాయుడు గారు నేరం చేసినట్లు ఒక్క చిన్న ఆధారం కూడా లేదన్నారు. వందల కోట్లు ఖర్చు చేసి, ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని, వేల మందికి శిక్షణ కల్పించి ఉద్యోగాలు వచ్చేలా చేయడమే చంద్రబాబు చేసిన నేరమా అని నాగేశ్వరరావు ప్రశ్నించారు. 16 నెలల పాటు జైలులో చిప్పకూడుతున్న సైకో ముఖ్యమంత్రి, చంద్రబాబుని ఒక్కరోజైనా జైలులో ఉంచాలన్న కుట్రతోనే చివరకు న్యాయవ్యవస్థను కూడా మేనేజ్ చేశారని విమర్శించారు. ప్రజావేదిక కూల్చడం దగ్గర నుంచి, రాజధానిని నాశనం చేయడం, వేల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని దివాలా దిశగా తీసుకెళ్లడం, ప్రకృతి సంపదను, ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోచుకోవడం తప్ప జగన్ రెడ్డి రాష్ట్రానికి చేసిన మంచి పని ఏమైనా ఉందా అని ప్రజలు ఒకసారి ఆలోచించాలన్నారు. ఇలాంటి వ్యక్తి ముఖ్య మంత్రిగా ఉండడానికి ఎంత మాత్రం అర్హుడు కాదన్నారు. చంద్రబాబు నాయుడు గొప్ప విజన్ ఉన్న జాతీయ స్థాయి నాయ కుడని, 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసినా ఒక్క అవినీతి మరక అంటకుండా పరిపాలించాడని గుర్తుచేశారు. ఇలాంటి కేసులు చంద్రబాబుకి లెక్క కాదని, ఒక్క విషయంలో కూడా ఆయనను వేలెత్తి చూపలేరని అన్నారు. పరిపాలన చేత గాని చెత్త ముఖ్యమంత్రి మనకు అవసరమా అని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులలో పార్టీ శ్రేణులు ధైర్యం కోల్పోవద్దని, త్వరలోనే బాబు బయటకు వచ్చి, ఈ ముఖ్యమంత్రి సంగతి తెలుస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లో నారా లోకేష్ గొప్ప లీడర్గా ఎదుగుతారని శివరాం అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మం డల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, వలేటివారిపాలెం మండలం నాయకులు ఘట్టమనేని చెంచురామయ్య, చెరువుపల్లి మాల్యాద్రి, పొన్నగంటి రామయ్య, పరిటాల భాస్కర్, వలేటి నరసింహం, కూనిపాలెం సర్పంచి నవులూరి రాజా రమేష్, అత్తోట వెంకటేశ్వర్లు, గురజాల బెంజిమన్, కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, మండల తిరుగు యువత అధ్యక్షుడు బద్దిపూడి శిఖామణి, మేకల అశోక్, మోదేపల్లి నారాయణ, ఉన్నం పాండురంగారావు, గుత్తా కొండయ్య, దార్ల సుబ్బారావు, లింగాబత్తిన మాల్యాద్రి, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, నాదెళ్ల వెంకట రమణయ్య, నెల్లూరు పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, బత్తిన ఆదెమ్మ, చుండూరి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, మరియు నియోజకవర్గ కమిటీ నాయకులు రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, పొడపాటి మహేష్, షేక్ మున్నా, మండల, పట్టణ నాయకులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మండల నాయకులతో పాపకన్ను మధుసూధనరెడ్డి సమావేశం

విశాలాంధ్ర - రాపూరు:రాపూరు మండల వైఎస్ఆర్ సిపి నాయ కులతో మండల ప్రముఖులు సుదీర్ఘ రాజకీయ కుటుంబ స భ్యులు,రాపూరు మండల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మా జీ అధ్యక్షులు పాపకన్ను మధు సూదన్ రెడ్డి అతని నివాసం లో ని తోటలో రాపూరుమండలవైఎ స్ఆర్ సిపి నాయకులు తిరుప తి పార్లమెంట్ జిల్లా కార్యదర్శి కయ్యూరి చెంచురామిరెడ్డి, రాపూరు మండల ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ పోలంరెడ్డి పెంచల రెడ్డి,మండల ఎఎంసి వైస్ చైర్మ న్ గంగిశెట్టి వేంకటేశ్వర్లు,రాంకూరు దుగ్గిరెడ్డి నరసిం హారెడ్డి, బండి రత్నాకర్ రెడ్డి, సిద్ధవరం మాజీ సర్పంచ్ కయ్యూరి మొరలీ మోహన్ రెడ్డి,గోనుపల్లి మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమా ర్ రెడ్డి,తానంచర్ల కోటీశ్వరరెడ్డి, బాలకృష్ణారెడ్డి,చెర్లో పల్లి ప్రభాకర్రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, శ్రీధర్ రెడ్డి,జోరె పల్లి రాఘవ రెడ్డి రాపూరు సచివాలయక న్వీనర్లు మాదమాలపిచ్చిరెడ్డి, దమ్మా యి రమణయ్య, సయ్యద్ అరీఫా,పుట్టం రెడ్డికృష్ణారెడ్డి, ఏటూరి బ్రదర్మొరలీ మోహన్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి,బొమ్మా రెడ్డి రమణారెడ్డి,గుండవోలు సంజీవరెడ్డి, ఎంపిటిసిలతో, సర్పంచ్లతో మండలనాయకులతో పార్టీ అభ్యున్నతికి పలు విషయాలపై, జరుపు బోవు కార్యక్రమాలపై మండలనాయకులతో సమీక్షా సమావేశం మం డల ప్రముఖులు పాపకన్ను మధుసూదన్ రెడ్డి అద్వార్యాన నిర్వహించడం జరిగింది.

పరమేశ్వరరావు అందరికీ ఆదర్శనీయుడు : హైకోర్టు న్యాయవాది శివకుమార్

విశాలాంధ్ర-లింగసముద్రం: న్యాయవాదిగా న్యాయ శాస్త్ర నిపుణులుగా రాజ్యాంగ నిపుణులుగా పవని పరమేశ్వరరావు అందరికీ ఆదర్శనీయుడని హైకోర్టు న్యాయవాది శివకుమార్ అన్నారు మండల పరిధిలోని మొగిలిచర్లలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరమేశ్వరరావు ఆరవ వర్ధంతి సందర్భ ంగా సంస్మరణ సభ జరిగింది ఈ కార్యక్రమం కి హాజరైన శివకుమార్ మాట్లాడుతూ మారుమూల గ్రామ మైన మొగిలిచర్లలో జన్మించి సుప్రీంకోర్టు న్యాయవాదిగా ఎదిగి ఎన్నో జాతీయ సదస్సులో రాజ్యాంగ నిపుణులుగా న్యాయ శాస్త్ర నిపుణులుగా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు లోక్సత్తా రాష్ట్ర సభ్యులు మాలకొండ రెడ్డి మాట్లాడుతూ పరమేశ్వరరావు భారత దేశంలోనే మేధావిగా న్యాయ శాస్త్ర నిపుణులుగా అందరూ గర్వించదగ్గ మహనీయుడని కొనియాడారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరావు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు మాదాల మనోజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అవసరం

విశాలాంధ్ర - ముత్తుకూరు : చదువుకునే విద్యార్థులకు తాము భవిష్యత్తులో ఎలాంటి స్థాయికి వెళ్లాలన్న ఆలోచనకు కెరీర్ గైడెన్స్ ఎంత అవసరమని ప్రధాని కృష్ణపట్నం పోర్ట్ ట్రస్ట్ ప్రతినిధులు శ్రీనివాస్ మోహిత్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఈదురు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వారికి ఏ రంగాలలో ఆసక్తి ఉందో, ఆయా రంగాల పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉంది, భవిష్యత్తులో ఎలా ఉండబోతోంది అన్న విషయాలను విద్యార్థులకు తెలిపారు. ముందుగా విద్యార్థుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ పాఠశాలలో చదువుకొని బెంగ ళూరులో సాఫ్ట్వేర్గా పనిచేస్తున్న ఆలపాక మానస ఉద్యోగపరంగా తన అనుభవాలను వివరించారు. ప్రతినెల స్కూలుకు వచ్చి నిపుణులైన వారు ఆయా రంగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని ట్రస్ట్ సభ్యులు బాలచంద్ర, అరుణ్ కుమార్, రమేష్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్ల శ్రీనివాసులు రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెల్లూరులో సదరన్ ట్రావెల్స్ బ్రాంచి ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : నెల్లూరులో సదరన్ ట్రావెల్స్ బ్రాంచిని టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా కమిటీ చైర్పర్సన్, వీపీఆర్ ఫౌండేషన్ కోచైర్పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరులోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీనివాస అగ్రహారం వద్ద సదరన్ ట్రావెల్స్ నూతన బ్రాంచ్నిప్రారంభించారు.ఈ సందర్భ ంగా ఆమెకు సదరన్ ట్రావెల్స్ ఎండీ కృష్ణ మోహన్, ఇతర ముఖ్య సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నెల్లూరు బ్రాంచిని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్. సదరన్ ట్రావెల్స్ అందిస్తున్న సేవలను గురించి వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డికి వివరించారు. అనంతరం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూసదరన్ ట్రావెల్స్ నెల్లూరు బ్రాంచిప్రా రంభోత్సవంలో పాల్గొనడంసంతోషంగాఉందన్నారు. నెల్లూరులో ఈబ్రాంచి ఏర్పాటుకు ముందుకొచ్చిన సంస్థ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. జిల్లావాసులందరూ సదరన్ ట్రావెల్స్ సేవలను సద్వినియోగంచేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సంస్థ ఎండీపీ.కృష్ణమోహన ్ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ప్రెసిడెంట్ టంగుటూరి రామకృష్ణసంస్థ ఇతరముఖ్యసభ్యులు తదితరులుపాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంకి నిత్యావసర వస్తువుల వితరణ

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలుమండలం నాగులవరా నికిచెందిన కాండ్రగంగినాయుడుకుమారుడు కాండ్రసతీష్ నాయుడుముంగమూరుతోటలవద్దనున్న ఎయిడ్స్ ఆదరణ కేంద్రాని కిబుధవారం15వేల రూపాయలవిలువచేసే నిత్యావస రవస్తువులనువితరణ గాఇచ్చాడు,గతరెండు సంవత్సరాలుగా ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్ప కుండా సరుకులు అందజేస్తున్నఅయనకుఆదరణ కేంద్రండైరెక్టర్ డాక్టర్ కె సింహాద్రి రావుధన్యవాదాలుతెలిపారు, సతీష్ నాయుడుదేవుడిలావచ్చి ఆదరణకేంద్రంలో ని సమస్యలు తెలిసికొని మంచినీటి సౌకర్యం కోసం బోరు కూడవేయించిఅనాథలకు మంచినీటి సదుపా యంకల్పించా రన్నారు పై కార్యక్ర మంలోఆదరణకేంద్ర డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు, భవాని తదితరులుపాల్గొన్నారు

ప్రమాద బారిన పడిన భక్తులకు అండగా నిలిచిన జనసేన

విశాలాంధ్ర - కావలి: రాజమండ్రి రాజానగరం పరిసర ప్రాంత భక్తులు సుమారు 400 మంది సైకిల్ యాత్రగా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకునే క్రమంలో ఆదివారం ఉదయం రాజా నగరంలో బయలుదేరారు. బుధవారం ఉదయం కావలి లో ప్రమాదం చోటు చేసుకొని ఒకరు మృతి చెందడం, మరి కొంతమంది గాయపడటం జరిగింది. ఈ విష యాన్ని రాజానగరం జనసేన పార్టీ ఇం చార్జి బత్తుల రామకృష్ణ కావలి జన సైనికులకు తెలపగా, కావలి జనసైనికులు వెంటనే స్పందించి చనిపోయిన వ్యక్తిని పోస్టుమార్టంకు తరలించి, క్షతగాత్రులను నెల్లూరు లోని ప్రైవేటు హాస్పిటల్లో జాయిన్ చేశారు. 400 మంది భక్తులకు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. నెల్లూరు జిల్లా జనసేన కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, కావలి జనసేన ఇంచార్జి అలహరి సుధాకర్, తదితరులు జనసై నికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు అలా శ్రీనాథ్, తిరుమల శెట్టి సుధీర్, పొబ్బాసాయి విటల్, గాదం శెట్టి రవి, గడే నాగార్జున, మన్నేపల్లి రిషికేష్, ప్రవీణ్, ఆది, జానీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని ఓటర్ల వివరాలు తెలపండి

-కలెక్టర్కు జనసేన నాయకుల వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జిల్లాలో నూతనంగా నమోదు చేసిన ఓట్లు , తొలగించిన ఓట్ల వివరాలను తెలపాలని జనసేన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి కోరారు. ఈ మేరకు కలెక్టర్ హరి నారాయణకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనోక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 27 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని ఎన్నికల కమిషన్ తెలిపిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. నూతనంగా చేర్చిన ఓట్లు , తొలగించిన ఓట్ల వివరాలు అందజేయాలని తాము కోరామని తెలిపారు. అన్నీ రాజకీయ పార్టీలకు అందజేసిన విధంగా తమకు కూడా ఒక కాపీ అందజేయాలని కోరినట్లు తెలిపారు. జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్బాబు , రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు , వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు సుందర్ రామిరెడ్డి, నగర డివిజన్ ఇన్చార్జిలు శ్రీకాంత్, నాయకులు ప్రవీణ్ , వెంకటేశ్వర్లు తదితరులు వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ఉచిత సేవలు సద్వినియోగం చేసుకోండి

- ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు

విశాలాంధ్ర - కావలి: ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల కౌన్సిలర్స్ ఉచితంగా అందించే ఈ-సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక మోసాలకు గురికావోద్దని, ప్రభుత్వ ఆర్థిక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు తెలియజేశారు. పట్టణంలోని జీడి కాంప్లెక్స్లో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలుకు చెందిన సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో డి.ఇ.ఎ. ఫండ్ - రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా, కెనరా బ్యాంకు సౌజన్యంతో నెల్లూరు జిల్లాలో 5ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలను స్థాపించారన్నారు. ఈ ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాల ప్రాజెక్టుకు జిల్లా నోడల్ఆఫీసర్గా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉంటారన్నారు. ప్రతి ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలలో ఇద్దరు కౌన్సిలర్స్ఉంటారని, వారు వివిధ గ్రామాలలో సామాన్య ప్రజానికానికి బ్యాంకింగ్ పథకాలపై, సామాజిక భద్రతా పథకాలపై, డిజిటల్ బ్యాంకింగ్ పై, ప్రైవేటు ఆర్థిక సంస్థల మోసాలపై, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలపై, రిజర్వ్ బ్యాంక్ అంబుడ్స్మన్ పై అవగాహన కల్పిస్తారన్నారు. అంతే కాకుండా బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్ విషయంలో, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, సురక్ష యోజన, జీవన్ జ్యోతి యోజన, ఈ- శ్రమ్ కార్డ్, అభ కార్డ్ వంటి పథకాలు ప్రజలు పొందుటకై అప్లికేషన్ పూర్తి చేయడంలో, బ్యాంక్ దగ్గరకు తీసుకెళ్లడంలో మా కౌన్సిలర్స్ సహాయ సహకారాలు చేస్తారన్నారు. మా కౌన్సిలర్స్ ఈ సేవలను పూర్తి ఉచితంగా చేస్తారని, ఎలాంటి ఫీజులు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. సున్నితమైన అంశాలైన బ్యాంక్ అకౌంట్ నంబర్లు, ఏటీఎంకార్డ్ నంబర్లు, ఆధార్కార్డు నంబర్లు, పిన్ నంబర్లు, ఓటిపి నంబర్లు మా కౌన్సిలర్స్ అడగరని, మీ దగ్గర ఎలాంటి ఫింగర్ ప్రింట్స్ తీసుకోరని తెలిపారు. ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు జరిగిన పుడు ఎలాపరిష్కరించుకోవాలోతెలియజేస్తారని,ఇన్సూరెన్స్క్లెయిమ్లు చేసుకోవడంలో సహకరి స్తారని, డిజిటల్ పేమెంట్స్శిక్షణనుమాకౌన్సిలర్స్ మొబైల్నుండిచూపిస్తారని,కస్టమర్ మొబైల్ టచ్ చేయరని తెలిపారు.

విద్యాశాఖ అధికారులు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

- ఎంపీడీవో చేవూరి శ్రీదేవి, ఎంఈఓ షాహుద్దీన్

విశాలాంధ్ర - వరికుంటపాడు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చేవూరి శ్రీదేవి ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ కార్యక్రమాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ షాహుద్దీన్ పాల్గొ న్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యా శాఖకు సంబంధించిన జిఈఆర్ సర్వే ద్వారా గ్రామాల్లోని ఐదు సంవత్సరాల పిల్లలు నుండి 18 సంవత్సరాల వయసు పిల్లలు ఉన్నారు వారిని ఈ సర్వే ద్వారా గుర్తించి పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేసి నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని అందుకోసంమండల విద్యాశాఖ అధికారులతో స్థానిక సచివాలయ సిబ్బంది సమన్వయంతో జిఈఆర్ సర్వే వేగ వంతంగా పూర్తి చేసి పిల్లలను పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధిహామీ అధికారులు, సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు దగదర్తిలో జగనన్నకు చెబుదాం

- అర్జీలు స్వీకరించనున్న జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గంలోని దగదర్తి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహిస్తారని రెవిన్యూ డివిజనల్ అధికారి శీనా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు తమసమస్యలపై అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేయాలని ఆయన కోరారు.

కెజిబివి తనిఖీ చేసిన అధికారులు

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని ముసునూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి) ని జిల్లా ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సిహెచ్. ఉషారాణి, జిసిడివో మమత బుధవారం తనిఖీ చేశారు. పాఠశాల లోని వసతులను పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుల పని తీరును పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనుల తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి అందుతున్న వసతులను, కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యర్థులు పాల్గొన్నారు.

తిరుమల సైకిల్ యాత్రలో విషాదం

విశాలాంధ్ర - కావలి: ముసునూరు జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం చోటు చేసు కుంది. రాజమండ్రి నుండి తిరుమలకు సైకిల్ పై బయలుదేరిన యాత్రికులకు ప్రమాదం జరిగింది. భక్తులు ఏర్పాటు చేసుకున్న ఆటోలో వంట మాస్టర్లు, వంట సామాన్లు, గ్యాస్, బియ్యంతో ప్రయాణిస్తుండగా ఒంగోలు నుండి నెల్లూరు వైపు లారీ వెనుక వైపునుండి ఢీకొని ఆటో పంట కాలువలో పడింది. ఈ ప్రమాదంలో ఆటోలోని ఒకరు మృతి చెందగా, ఐదుగురికి తీవ్ర గాయాలు అయినవి. వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందిన వ్యక్తి ఏ. నాగేశ్వరరావు(54) గా గుర్తిం చారు. ఆటో డ్రైవర్ శ్రీను, ఉల్లి విష్ణమూర్తి, మారెడ్డి రాంబాబు, తర్రా శ్రీను, గుత్తుల రాజు కు బలమైన గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను 108 లో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం, ఆలమూరు నుండి సుమారు 400 మంది భక్తులు సైకిల్ పై తిరుమలకు సైకిల్ యాత్ర చేస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనా స్థలానికి చేరుకున్న కావలి రూరల్ పోలీసులు విచారణ చేపట్టారు. పోస్ట్ మార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

అగ్రిగోల్డ్ బాధితుల చలో విజయవాడ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : 32 లక్షల కుటుంబాల కష్టార్జితాన్ని కొల్లగొట్టిన అగ్రిగోల్డ్ దొంగల్ని శిక్షించండి సర్వం కోల్పోయి ఆర్థిక మానసిక ఒత్తిడితో రోజులనేట్టుకొస్తున్న బాధితుల డిపాజిట్లు ఇప్పించండి అనే నినాదంతో ఈ నెల 15వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఉండి ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కందుకూర్ సిపిఐ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బోయపాటి శ్రీను మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ఎన్నికల్లో సందర్భంగా ఇచ్చిన హామీలు ఇంకా మన చెవుల్లో ధనిస్తూనే ఉన్నాయని వారం రోజులు అంటే ఎన్ని నెలలు ఆరుమాసాలు అంటిని సంవత్సరాలు ముఖ్యమంత్రి ఇతర ప్రభుత్వ పెద్దలుచెప్పాలి అని వెంటనే అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చి బాధితులందరికీ న్యాయం చేయాలని ఈ నెల 15వ తేదీన అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం పూరిస్తున్నామని ఈ సందర్భంగా 15వ తేదీ ఉదయం 10 గంటలకి కలక్షేత్రం నుండి ప్రదర్శన అనంతరం జింఖాన గ్రౌండ్లో బహిరంగ సభ జరుగుతుందని ఆయన తెలియజేశారు. సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ అధికారం చేపట్టిన వారం రోజుల్లో 1,183 కోట్లు విడుదల చేసి 14 లక్షలమంది 10 ,20 వేల లోపు పొదుపు చేసుకున్న పేద వారందరికీ సంపూర్ణ న్యాయం చేస్తామని బాధితులు ఆమరణ నిరాహార దీక్ష వేదికపై నుండి ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న నేటి ముఖ్యమంత్రి చెప్పిన మాటలు ఈరోజుకి పూర్తిగా నెరవేర్చలేక పోయారు. అసోసియేషన్ పోరాటం వలన కొంతమేర బాధ్యతలకు డబ్బులు ఇప్పించిన ఘనత అసోసియేషన్ కి దక్కుతుందని ఇప్పుడు అగ్రిగోల్డ్ కస్టమర్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొని ఈ అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నల్లూరి సింగయ్య, కొత్తూరు వెంకటేశ్వర్లు, అత్తంటి శివకృష్ణ పాల్గొన్నారు.